షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
RNI : APTEL / 2023 / 89152
1St Year Happy Work Anniversary.
Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 3 సంచిక : 12 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 12 జనవరి 2026 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 03 ISSUE : 12 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 12 January 2026 PAGES : 8 PRICE : 3/-

## 1000 ఏళ్ల తర్వాత కూడా ఈ ఆలయంపై జెండా ఎగురుతూనే ఉంది: ప్రధాని మోదీ



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జనవరి 11)
సోమనాథ్ ఆలయ చరిత్రను తుడిచిపెట్టేందుకు గత ప్రభుత్వాలు ప్రయత్నించాయని ప్రధాని మోదీ అన్నారు. బానిస మనస్తత్వంతో దాని ప్రాముఖ్యతను విస్మరించారని కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి విమర్శలు చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత సర్దార్ పటేల్ చేసిన ఆలయ పునర్నిర్మాణ ప్రయత్నాలను అడ్డుకున్నారని విమర్శించారు. భారత తొలి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఈ పుణ్యక్షేత్రాన్ని సందర్శించాలని నిర్ణయించుకున్నప్పుడు అభ్యంతరాలు వ్యక్తం చేశారని ధ్వజమెత్తారు. మూడు రోజుల గుజరాత్ పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ సోమనాథ్ ఆలయాన్ని సందర్శించి పూజలు చేశారు. -మిగతా 2లో

## అత్యాధునిక పద్ధతిలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ తవ్వకాలు: మంత్రి ఉత్తమ్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 11)
ఎస్ఎల్‌బీసీ పనుల పురోగతిపై మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, ఇంజనీర్ ఇన్ చీఫ్ అంజద్ హుస్సేన్, ఇంజనీర్లతో మంత్రి సమావేశమై పనుల పురోగతిపై చర్చించారు. యుద్ధ ప్రాతిపదికన పునఃప్రారంభ పనులు చేపట్టాలని ఆదేశించారు. సొరంగం తవ్వడానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆధునిక పరిజ్ఞానాన్ని ఉపయోగించనున్నట్లు మంత్రి తెలిపారు. తొలగించిన టీబీఎం స్థానంలో అత్యాధునిక పద్ధతిలో టన్నెల్ తవ్వకాలు జరపనున్నారు. మిగిలిన సొరంగ మార్గం 9.8 కిలోమీటర్ల పరిస్థితులపై సమాచారం అందించే ఎలక్ట్రో మాగ్నటిక్ సర్వే పూర్తయినట్టు అధికారులు మంత్రికి వివరించారు. -మిగతా 2లో

## జగన్‌కు అమరావతిపై మాట్లాడే అర్హత లేదు: రాజధాని ప్రాంత రైతులు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 11)
మాజీ సీఎం జగన్‌పై రాజధాని అమరావతి ప్రాంత రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేత హోదా లేని జగన్‌కు.. అమరావతిపై మాట్లాడే అర్హత లేదని -మిగతా 2లో

# మతాల మధ్య చిచ్చు పెట్టాలని చూసే శక్తుల పట్ల అప్రమత్తత అవసరం

కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సందర్శించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
శాంతి భద్రతల పరిరక్షణలో రాజీపడొద్దన్న సూచనలు
ఉల్లంఘనలకు పాల్పడే వారు ఎంతటి వారైనా ఉపేక్షించవద్దని వెల్లడి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 11)
శాంతి భద్రతల పరిరక్షణ వ్యవహారంలో కఠినంగా వ్యవహరించాలని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పోలీసు అధికారులకు సూచించారు. లా అండ్ ఆర్డర్ నిర్వహణ పకడ్బందీగా ఉంటూ నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని, ఉల్లంఘనలకు పాల్పడే వారు ఎంతటి వారైనా ఉపేక్షించవద్దని తెలిపారు. కులాల మధ్య, మతాల మధ్య చిచ్చు పెట్టాలని చూసే శక్తుల పట్ల అప్రమత్తతతో వ్యవహరించాలని స్పష్టం చేశారు. నిబంధనలకు అనుగుణంగా పని చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని చెప్పారు.
కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయాన్ని నిన్న ఆయన సందర్శించారు. కమాండ్ కంట్రోల్ రూం, ఆఫీసర్స్ జిమ్ తదితర విభాగాలను పరిశీలించారు. కమాండ్ కంట్రోల్ రూంలో డయల్ 100 పనితీరుపై ఆరా తీశారు. అత్యవసర పరిస్థితుల్లో బాధితులు ఫోన్ చేసినప్పుడు సాంకేతికత సాయంతో వారి లొకేషన్ ఎలా గుర్తిస్తారు, దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ సిబ్బందికి సమాచారం ఎలా చేరవేస్తారు తదితర అంశాలను పోలీస్ అధికారులు ఆయనకు వివరించారు. స్నేహపూర్వక సేవలు అందిస్తూ పోలీస్ వ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి సూచించారు.

## బెంగళూరులో కూర్చొని జగన్ కుట్రలు: తెదేపా ఎంపీ కలిశెట్టి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 11)
బెంగళూరులో కూర్చొని ఏపీపై మాజీ సీఎం జగన్ కుట్రలు చేస్తున్నారని తెదేపా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు విమర్శించారు. ఈ కుట్రలపై కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ చేయించాలన్నారు. "జగన్ కుట్రలపై -మిగతా 2లో

## నేడుమంత్రులు, శాఖల కార్యదర్శులతో సీఎం చంద్రబాబు కీలక సమావేశం

విజన్ 2047, ఆదాయార్జన మార్గాలపై కీలక సమీక్ష



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 11)
రాష్ట్ర పాలన, ప్రభుత్వ లక్ష్యాల అమలును వేగవంతం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా సోమవారం నాడు మంత్రులు, శాఖల కార్యదర్శులతో ఆయన సచివాలయంలో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించనున్నారు. ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ భేటీ జరగనుంది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్లు కూడా వర్చువల్ విధానంలో హాజరు కానున్నారు.సమావేశం ప్రారంభంలో, రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తి (జీఎస్‌డీపీ), 2047 విజన్‌లోని 10 సూత్రాలపై అధికారులు ప్రజంటేషన్ ఇవ్వనున్నారు. అనంతరం ఆదాయార్జన మార్గాలు, -మిగతా 2లో

## పోలవరం - నల్లమలసాగర్‌పై సుప్రీంలో విచారణ.. లీగల్ టీమ్‌తో మంత్రి నిమ్మల సమీక్ష




(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 11)
పోలవరం - నల్లమలసాగర్ లింక్ ప్రాజెక్టుపై సోమవారం సుప్రీం కోర్టులో విచారణ నేపథ్యంలో అధికారులతో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సమీక్ష నిర్వహించారు. ఇరిగేషన్ స్పెషల్ సెక్రటరీ సాయిప్రసాద్, సలహాదారు వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహమూర్తి, న్యాయవాదులు, ఇంటర్ స్టేట్ ఇరిగేషన్ ఉన్నతాధికారులు సమావేశానికి హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున బలమైన వాదనలు వినిపించాలని మంత్రి నిమ్మల.. లీగల్ టీమ్‌కు సూచించారు. కేసుకు సంబంధించిన అన్ని రికార్డులు లీగల్ టీంకు అందించాలని ఇరిగేషన్ ఉన్నతాధికారులను ఆదేశించారు. ఏటా వృథగా సముద్రంలో కలుస్తున్న 3వేల టీఎంసీలలో 200 టీఎంసీలు మాత్రమే తీసుకునేలా ఈ ప్రాజెక్టును ప్రతిపాదించామని తెలిపారు. గోదావరి జల వివాదాల ట్రైబ్యునల్ (+ఔఖు) అవార్డు ప్రకారం మిగిలిన నీటిని వినియోగించే హక్కు ఏపీకి ఉందని రామానాయుడు స్పష్టం చేశారు. గోదావరి బేసిన్‌లో ఆంధ్రప్రదేశ్ దిగువ ప్రవాహ రాష్ట్రం కావడంతో.. ఇతర రాష్ట్రాల హక్కులకు-మిగతా 2లో

## అమరావతి ఆగదనే అక్కసుతోనే జగన్ విమర్శలు: మంత్రి నారాయణ



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 11)
రాజధాని అమరావతి ఇక ఆగదనే అక్కసుతోనే మాజీ సీఎం జగన్ విమర్శలు చేస్తున్నారని మంత్రి నారాయణ అన్నారు. అన్ని జిల్లాల్లో జరుగుతున్న అభివృద్ధిని చూసి వైకాపా నేతలు ఓర్వలేకపోతున్నారని చెప్పారు. నెల్లూరులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సందర్భంగా మీడియాతో నారాయణ మాట్లాడారు. "అభివృద్ధి పనుల వేగం పుంజుకోవడంతో ప్రజల్లో ఆనందం కనిపిస్తోంది. ఇకనైనా ప్రభుత్వంపై జగన్, వైకాపా నేతలు విమర్శలు మానుకోవాలి. ఎన్ని కుట్రలు చేసినా అభివృద్ధి కార్యక్రమాలు ఆగవు. అభివృద్ధి చెందిన చాలా దేశాల్లో రాజధానులు నది ఒడ్డునే ఉన్నాయి. అన్ని విధాలుగా సౌకర్యాలు అందుబాటులో ఉన్న ప్రాంతం అమరావతి. జాతీయ రహదారి, పోర్టు, రైల్వేస్టేషన్ దగ్గరలో ఉన్నాయి" అని మంత్రి వివరించారు.

## అమరావతిపై అసంబద్ధ ప్రకటనలతో జగన్ నవ్వుల పాలు: యనమల



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 11)
రాజధాని అమరావతిపై అసంబద్ధ ప్రకటనలతో జగన్ నవ్వులపాలవు తున్నారని తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. రాజ్యాంగంలో క్యాపిటల్ అనే పదం లేదనడం ఆయన అవగాహనారాహిత్యానికి నిదర్శమని చెప్పారు. ఈ మేరకు యనమల ఓ ప్రకటన విడుదల చేశారు. "రాజధానిపై వేర్వేరు మాటలు చెప్పడం.. జగన్ గందరగోళాన్ని ప్రతిబింబిస్తోంది. ప్రపంచంలోని అనేక రాజధానులు నదీతీరాల పక్కనే ఉన్నాయి. అమరావతి అభివృద్ధి చెందకూడదనేదే జగన్ వ్యాఖ్యల ఉద్దేశం. రాష్ట్రానికి పెట్టుబడులు రాకూడదనే లక్ష్యంగా ఉన్నట్లు తెలుస్తోంది" అని యనమల పేర్కొన్నారు.

# శ్రీ చైతన్య విద్యాలయ స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు

### ఆకట్టుకున్న సంస్కృతిక కార్యక్రమాలు







**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 11)**

పట్టణంలోని 60 అడుగుల రోడ్డులోనీ శ్రీ చైతన్య విద్యాలయ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది వారి కుటుంబ సభ్యులతో కలసి ముందస్తు సంక్రాంతి వేడుకలలో పాల్గొన్నారు. ఈ వేడుకలకు పాఠశాల కరస్పాండెంట్ కత్తి.సాయిబాబు హాజరయ్యారు. పాఠశాల ప్రాంగణంలో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి.దీంతో పాఠశాలలో సందడి వాతావరణం నెలకొంది.తెలుగువారి సంప్రదాయం, సంస్కృతి, మహిళా మూర్తుల గొప్పతనాన్ని ప్రతిబింబించేలా విద్యార్థులు రంగవాళ్లను తీర్చిదిద్దారు. వాటిని తిలకించిన కరస్పాండెంట్, ఉపాధ్యాయులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.ముగ్గులు వేసిన ప్రతి ఒక్కరిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పేకాట శిబిరం పై దాడి



**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 11)**

మండలంలోని కె అగ్రహారం గ్రామం సమీపంలో ఆదివారం పేకాట ఆడుతున్నారన్న సమాచారం రావడంతో ఎస్ఐ సత్యనారాయణ ,సిబ్బంది పేకాట శిబిరం పై దాడి నిర్వహించారు. ఈ ఘటనలో ఐదుగురిని అదుపులో తీసుకొని వారి వద్ద నుంచి రూ 3540 నగదను స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ సత్యనారాయణ మాట్లాడుతూ మండలంలోని ఎక్కడైనా పేకాట ఆడితే సమాచార ఇవ్వాలని తెలిపారు.

# కె అగ్రహారంలో క్రికెట్ పోటీలు ప్రారంభం



**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 11)**

మండలంలోని కే అగ్రహారం గ్రామంలో సంక్రాంతి పండగను పురస్కరించుకొని చౌతన్ ట్రేడర్స్ ప్రైవేట్ లిమిటెడ్, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి సిటిపిఎల్ టోర్నమెంట్ పోటీలను ఆ సంస్థ చైర్మన్ మామిడి ప్రదీప్ ఆదివారం ప్రారంభించారు. ప్రదీప్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించే ఇటువంటి క్రీడా పోటీలను యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గెలుపొందిన జట్లకు విన్నర్ కు ట్రోఫీతో పాటు రూ.50,116, రన్నర్ జట్టుకు రూ.25,116 నగదు అందజేస్తామని తెలిపారు. ఈ పోటీల్లో 40 జట్లు పాల్గొంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ షేక్ చిన్న మస్తాన్, వైయస్సార్సీపి రాష్ట్ర ఆర్టిఐ విభాగం కార్యదర్శి పిల్లి తిరుపతిరెడ్డి, పల్నాటి వెంకటేశ్వర్‌రెడ్డి, మాల్యాద్రిరెడ్డి, చక్రవర్తి క్రీడాకారులు పాల్గొన్నారు.

## మొదటి పేజీ తరువాయి

# 1000 ఏళ్ల తర్వాత కూడా ఈ ఆలయంపై జెండా ఎగురుతూనే ఉంది: ప్రధాని మోదీ

సోమనాథ్ పై విదేశీ దురాక్రమణదారులు అనేక దండయాత్రలు చేశారని ప్రధాని అన్నారు. ఈ ఆలయం.. ధైర్యం, త్యాగాలు, దృఢసంకల్పానికి నిదర్శనమని పేర్కొన్నారు. 1000 సంవత్సరాల తర్వాత కూడా ఆలయంపై జెండా ఎగురుతూనే ఉందని, అది భారత దేశ స్ఫూర్తిని ప్రపంచానికి చాటుతోందని వెల్లడించారు. సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్.. భారతదేశ విశ్వాసానికి ప్రతిబింబమని పేర్కొన్నారు. ఆ స్వాభిమాన్ పర్వ్‌లో పాల్గొనడం ఒక గొప్ప జ్ఞాపకమన్నారు.ఆలయంపై దాడికి వెయ్యేళ్లయిన సందర్భంగా ప్రధాని మోదీ ఇటీవల ప్రత్యేక వ్యాసం రాసిన సంగతి తెలిసిందే. పుణ్యక్షేత్రంపై గజనీ మహమ్మద్ క్రూర, హింసాత్మక దండయాత్ర చేసింది 1026 జనవరిలోనేనని, ఆలయ పునరుద్ధరణ తర్వాత 1951 మే 11న ఆనాటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ సమక్షంలో ఆలయంలో భక్తులకు మళ్లీ దర్శనభాగ్యం కలిగిందని అందులో పేర్కొన్నారు. దాడి ప్రయత్నం జరిగిన ప్రతిసారీ ఆలయాన్ని కాపాడుకునేందుకు ప్రజలు దృఢంగా అడ్డుపడ్డారని, కొందరు ప్రాణత్యాగం చేశారని గుర్తుచేసుకున్నారు.

## పోలవరం - నల్లమలసాగర్‌పై సుప్రీంలో విచారణ.. లీగల్ టీమ్‌తో మంత్రి నిమ్మల సమీక్ష

భంగం కలగకుండా మిగిలిన వరద నీటిని వాడుకోవచ్చన్నారు. వృథగా సముద్రంలోకి పోతున్న నీటిని రాయలసీమ ప్రాంతానికి తరలించి ఆ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడమే ఈ ప్రాజెక్టు లక్ష్యమని తేల్చి చెప్పారు. కేంద్రానికి ప్రాజెక్ట్ ఫీజుబులిటీ రిపోర్ట్ సమర్పించాం, వారి సూచనల మేరకే మార్పులు చేస్తున్నట్లు వెల్లడించారు. డీపీఆర్‌కి సంబంధించిన టెండర్లు కేవలం ముందస్తు సన్నాహక చర్య మాత్రమే అని తెలిపారు. చట్టపరమైన అన్ని అనుమతులు వచ్చాకే పోలవరం-నల్లమలసాగర్ ప్రాజెక్టు చేపడతామని స్పష్టం చేశారు.

# అత్యాధునిక పద్ధతిలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ తవ్వకాలు: మంత్రి ఉత్తమ్

భూగర్భ పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేసే విధంగా సపోర్ట్ సిస్టం కూడా ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రపంచంలోనే అతి పొడవైన సొరంగ మార్గం ఎస్ఎల్‌బీసీని పూర్తిచేయడాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని ఉత్తమ్ వివరించారు. సొరంగ మార్గం పనుల్లో క్షేత్ర స్థాయిలో పని చేసే సిబ్బందికి 25శాతం అదనపు జీతాలు ఉంటాయని తెలిపారు. భారత రాష్ట్ర సమితి పదేళ్ల పాలన వల్లే ఎస్ఎల్‌బీసీ పనుల్లో ఆలస్యం జరిగిందన్న మంత్రి.. ప్రాజెక్టు పూర్తి చేసి నల్గొండను సస్యశ్యామలం చేయడమే కాకుండా, ఫ్లోరోసిస్‌ను శాశ్వతంగా లేకుండా చేస్తామని ప్రకటించారు.

# జగన్‌కు అమరావతిపై మాట్లాడే అర్హత లేదు: రాజధాని ప్రాంత రైతులు

మందడం రైతు సంక్షేమ సంఘం సభ్యులు అన్నారు. "అమరావతిపై విషం చిమ్మితే ఈసారి సింగిల్ డిజిట్‌కే వైకాపా పరిమితమవుతుంది. పులివెందులకు వెళ్లి జగన్‌కు వ్యతిరేకంగా ప్రచారం చేస్తాం. చుట్టూ పరదాలు పెట్టుకుని తిరిగే వ్యక్తికి అమరావతి అభివృద్ధి ఎలా కనిపిస్తుంది?జగన్‌పై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి" అని కోరారు.

# బెంగళూరులో కూర్చొని జగన్ కుట్రలు: తెదేపా ఎంపీ కలిశెట్టి

కేంద్ర దర్యాప్తు సంస్థలకు లేఖ రాస్తా. వైకాపా ఎంపీల ఆస్తులు విపరీతంగా పెరిగాయి. దానిపై ఆ పార్టీకి చెందిన సహచర ఎంపీలే ఆశ్చర్యపోతున్నారు. అమరావతిలో జరుగుతున్న పనుల వీడియోలన్నీ తీసి జగన్‌కు పంపుతున్నా. నదీ పరివాహక ప్రాంతంలో ఉన్న జగన్ ప్యాలెస్ ఎప్పుడైనా మునిగిందా?" అని కలిశెట్టి ప్రశ్నించారు.

# నేడు మంత్రులు, శాఖల కార్యదర్శులతో సీఎం చంద్రబాబు కీలక సమావేశం

కేంద్ర ప్రాయోజిత పథకాల పురోగతి, ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య (పీపీపీ) ప్రాజెక్టులు, పెట్టుబడుల ఆకర్షణ, ఫైళ్ల పరిష్కారం, ఆన్‌లైన్ సేవలు, వాట్సాప్ గవర్నెన్స్ వంటి కీలక అంశాలపై సీఎం సమీక్ష జరుపుతారు.ముఖ్యంగా రెవెన్యూ శాఖ పనితీరుపై ఈ సమావేశంలో ప్రత్యేకంగా చర్చించనున్నారు. పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ, భూముల సర్వే, రిజిస్ట్రేషన్ సేవలు, ఫిర్యాదుల పరిష్కారం వంటి అంశాలపై మంత్రులు, అధికారులకు సీఎం దిశానిర్దేశం చేయనున్నారు. బ్లాక్‌చైన్ టెక్నాలజీతో ప్రజల ఆస్తులకు పటిష్ఠ భద్రత కల్పించే విధానంపైనా చర్చిస్తారు. వీటితో పాటు కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన 'వీబీ జీ రామ్ జీ' పథకంపై కూడా సమీక్షించనున్నారు. సమావేశం ముగిసిన అనంతరం, సాయంత్రం సీఎం చంద్రబాబు సంక్రాంతి పండుగ కోసం తన స్వగ్రామం నారావారిపల్లెకు బయలుదేరి వెళతారు.

# సినిమా థియేటర్లలో అధిక టికెట్లు వసూలు ఆపాలి వినోదం పేరుతో ప్రజలను నిలువ దోపిడీ చేస్తున్న సినిమా థియేటర్లు

### డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని




**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, జనవరి 11)**

ప్రస్తుతం సంక్రాంతి పండుగ సందర్భంగా రాబోతున్న సినిమాల విడుదలలో ప్రజల వద్ద నుండి అధిక టికెట్ల వసూలు చార్జీలు ఆపాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని తెలిపారు. ఆదివారం ఉదయం స్థానిక సుందరయ్య భవనం ఆవరణంలో డివైఎఫ్ఐ పట్టణ నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని మాట్లాడుతూ పండగ పూట సామాన్య మధ్యతరగతి ప్రజలు కుటుంబాలతో కలసి ఆనందంగా సినిమాలకు రావాలంటే భయపడే పరిస్థితి నెలకొందన్నారు. టికెట్ ధరలు రూ.1,000 నుండి రూ.500 వరకు రేట్లు నిర్ణయించి ప్రజల జేబులకు చిల్లు చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. భారీ బడ్జెట్ల పేరుతో సినిమా వాళ్ళ టికెట్ రేట్లు పెంచుకునే దానికి ప్రభుత్వాల దగ్గరకు వస్తే ప్రభుత్వాలు కూడా సినిమా వాళ్ళ అవసరాల కోసం టికెట్ రేట్లు పెంచుకునే దానికి అవకాశాలు ఇస్తున్నారు. సామాన్యుడు టికెట్ రేట్లు భరించలేక పైరసీ వైపు మొగ్గ చూపుతున్నాడు. సినిమా థియేటర్ల యాజమాన్యాలు కూడా పార్కింగ్ ఫీజు వసూలు చేయకూడదని ఉన్నా థియేటర్లలో తినుబండారాలు అధిక రేట్లకు అమ్మకూడదని నిబంధనలు ఉన్నా ఇవేమీ పట్టించుకోకుండా నిర్వహిస్తున్నారన్నారు. ప్రభుత్వ అధికారుల సైతం పట్టించుకోవడం లేదన్నారు. అధిక టికెట్ల రేట్లు ఆపాలని నిబంధనలో విరుద్ధంగా నడుస్తున్న సినిమా థియేటర్లో యాజమాన్యాల పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ అధికారులు సినిమా థియేటర్లలో తనిఖీలు నిర్వహించి నిబంధనలు విరుద్ధంగా నడుస్తున్న వాటి పై చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాబోవు రోజుల్లో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్షుడు ఎస్‌కె మస్తాన్ షరీఫ్, రూరల్ అధ్యక్షుడు ముడమల ఓబుల్‌రెడ్డి, పట్టణ నాయకులు ఎస్ ప్రవీణ్ కుమార్, యువరాజ్, సుధాకర్, ప్రసాద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కరేడు రైతుల పోరాటానికి మద్దతుగా ట్రిబ్యునల్ ఎదుటకు సిపిఎం




**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 11)**

కరేడులో ప్రభుత్వం చేపట్టిన బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా, స్థానిక రైతులు, భూసేకరణ పేరుతో కరేడు రామకృష్ణాపురం, ఉప్పరపాలెం గ్రామాలను ఖాళీ చేయించే ప్రభుత్వ చర్యలు నిరసిస్తూ గిరిజనులు,దళితులకు అండగా గత ఏడు నెలలుగా సాగుతున్న ఉద్యమానికి సిపిఎం నేతలు ప్రత్యక్షంగా పాల్గొని అండగా నిలిచామని, ఈనెల 12న చెన్నైలో జరిగే గ్రీన్ ట్రిబ్యునల్ జడ్జి చేపట్టే విచారణలో సిపిఎం నేతల పాల్గొని, కరేడు గ్రామంలో జరిగే నష్టాన్ని తెలియజేయాలని సిపిఎం నిర్ణయించినట్లు ఆ పార్టీ ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శిజీవీబీ కుమార్ తెలిపారు. ఆదివారం కందుకూరు సుందరయ్య భవన్ లో సిపిఎం ఉలవపాడు, వలేటివారిపాలెం ప్రాంతీయ కమిటీ సమావేశం ఎస్‌డి గౌస్ బాషా అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జరిగిన నిర్ణయాలను సిపిఎం ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జీవీబీ కుమార్ పత్రికలకు తెలిపారు. కరేడు రైతులకు మద్దతుగా జరిగే ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొనాలని నిర్ణయించారని తెలిపారు. జనవరి 14 నుండి 16 వరకు సంక్రాంతి పండుగ సందర్భంగా కరేడు రామకృష్ణాపురంలో, ఉలవపాడు అంబేద్కర్ నగర్‌లో, వలేటివారిపాలెం మండల కేంద్రంలో యువతీ, యువకులు, మహిళలకు ఆటల పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. జనవరి 18 నుండి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి నిర్వీర్యం చేయొద్దని, కూలీలకు పని హక్కును రద్దుచేసే కేంద్ర ప్రభుత్వ విధానాలను ఉలవపాడు, వలేటివారిపాలెం మండలాల లోని అన్ని గ్రామాలలోని కూలిపేటలలో ప్రచారం చేస్తామని తెలిపారు. సిపిఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాలలో ప్రజలందరూ పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం ప్రాంతీయ కమిటీ నాయకులు దువ్వూరి జాన్, కత్తి సుజాత, ఏలూరి నాగార్జున, సిహెచ్ ఇందిరావతి, కే భారతి, తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 28 లోపు తమ జీవన్ ప్రమాణ పత్రాలను లైఫ్ సర్టిఫికెట్లను సబ్ ట్రెజరీ అధికారులకు అందజేయాలి



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 11)**

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు అందరూ ఫిబ్రవరి 28 లోపు తమ జీవన్ ప్రమాణ పత్రాలను లైఫ్ సర్టిఫికెట్లను సబ్ ట్రెజరీ అధికారులకు అందజేయాలి. పెన్షన్లు అందరూ లైఫ్ సర్టిఫికెట్లు నమోదు చేసే కార్యక్రమం జనవరి ఒకటి నుండి ప్రారంభమైనది. ఎస్‌టిఓ ఆఫీసులో ఈ కార్యక్రమం మొదలైంది. పొదిలి పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో అనారోగ్యంతో బాధపడుతున్న, సబ్ ట్రెజరీ కార్యాలయంకు వెళ్లలేని స్థితిలో ఉన్న వారికి సంఘ నాయకులు వారి ఇళ్ల వద్దకే వెళ్లి లైవ్ సర్టిఫికెట్లు నమోదు చేయుచున్నారు. ఈ అవకాశాన్ని పెన్షనర్లు ఉపయోగించుకోవలసినదిగా కోరుతున్నారు. పెన్షనర్ల ఇంటి వద్దకే వెళ్లి లైవ్ సర్టిఫికెట్లు నమోదు చేయుటకు పొదిలి పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మదార్ వలి, అధ్యక్షులు బాదుల్లా, ట్రెజరర్ చిట్టెంశెట్టి సుబ్బారావు, కీసర శ్రీనివాసరెడ్డి, మోహన్‌రావు, సుదర్శన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# దానాల్లోకెల్లా విద్యాదానం గొప్పది

## రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి, డోలా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 11)

అన్ని దానాల్లోకెల్లా విద్యాదానం ఎంతో గొప్పదని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. ఒంగోలులో జరుగుతున్న పీవీఆర్ హైస్కూల్ శతాబ్ది ఉత్సవ వేడుకల్లో ఆదివారం ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయకుమార్‌లతో కలిసి వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి రవికుమార్ మాట్లాడుతూ తరాలు మారినా, యుగాలు మారినా విద్యను మించినది మరొకటి లేదన్నారు. భోజనం పెట్టి ఒకపూట సంతృప్తి పరచవచ్చని, విద్య నేర్చుకుంటే తనతోపాటు పది మందిని బతికించే స్థాయి ఉంటుందన్నారు. ఒంగోలులోని పీవీఆర్ హైస్కూల్ వందేళ్లు పూర్తి చేసుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. మంత్రి స్వామి మాట్లాడుతూ పీవీఆర్ హైస్కూల్ అభివృద్ధి చేసేందుకు సమీపంలో ప్రీమెట్రిక్ హాస్టల్ నిర్మించనున్నట్లు చెప్పారు. తూర్పుపాలెంలో ఉన్న హాస్టల్‌ను రూ.3.70 కోట్లతో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు సహకారంతో నిర్మించనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే జనార్దన్‌రావు మాట్లాడుతూ పివిఆర్ హైస్కూల్‌లో చదువుకున్న వారిలో అనేక మంది గొప్ప స్థాయిలో ఉన్నారన్నారు. అందరూ ఒకసారి కలుసుకునే విధంగా వందేళ్ల ఉత్సవాలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. పీవీఆర్ హైస్కూల్ అభివృద్ధికి తన సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్య ద్వారానే సామాజిక న్యాయం సాధ్యం అవుతుందన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తి స్థాయిలో మౌలిక వసతులు కల్పిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులంతా ఒకచోట చేరి పాత జ్ఞాపకాలు నెమరు వేసుకోవడం మరపురాని అనుభూతి. పివిఆర్ స్కూల్లో చదివిన ఎంతో మంది విద్యార్థులు నేడు ఉన్నత స్థానాల్లో ఉన్నారన్నారు. పీవీఆర్ హైస్కూల్ అభివృద్ధి చేసేందుకు సమీపంలో ప్రీమెట్రిక్ హాస్టల్ నిర్మించనున్నామని తెలిపారు. తూర్పుపాలెంలో ఉన్న హాస్టల్‌ను రూ.3.70 కోట్లతో





ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు సహకారంతో నిర్మించను న్నామన్నారు. విద్యా శాఖలో మంత్రి లోకేష్ విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారన్నారు. పేద పిల్లలకు బంగారు భవిష్యత్తు కల్పనే ధ్యేయంగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్నామన్నారు. పేద విద్యార్థులకు కూటమి ప్రభుత్వం నాణ్యమైన విద్య, మెరుగైన సంక్షేమం అందిస్తోందని మంత్రి స్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి అయిన రిటైర్డు డిజిపి నండూరి సాంబశివరావు, పీడీసీసీ బ్యాంకు చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, ఉడా చైర్మెన్ షేక్ రియాజ్, ఒంగోలు నగర పాలక సంస్థ కమిషనర్ వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.




# ఏడాదిన్నరలో 500 మందికి రూ.5 కోట్లకు పైగా సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

### సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌కు నియోజకవర్గ ప్రజల తరుపున ధన్యవాదాలు

### యువనేత కందుల విగ్నేష్‌రెడ్డి

### 90 మందికి రూ.81 లక్షల చెక్కులు అందజేత

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 11)

గడిచిన ఏడాదిన్నరలో నియోజకవర్గంలో దాదాపు 500 మందికి పైగా రూ.5 కోట్లకు పైగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసినట్లు యువ నేత కందుల విగ్నేష్‌రెడ్డి తెలిపారు. ఆదివారం మార్కాపురంలోని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సతీమణి కందుల వసంతలక్ష్మి, కుమారుడు, యువ నేత కందుల విగ్నేష్‌రెడ్డిలు 68 మందికి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, 22 మందికి ఎల్ఓసిలు సుమారు రూ.81 లక్షల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కందుల విగ్నేష్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఓ వరం లాంటిదన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా పేదల కోసం పరితపించే కూటమి ప్రభుత్వం వారికి ఆర్థిక భరోసా కల్పిస్తుందన్నారు. త్వరలోనే రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఇన్సురెన్స్ అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టేందుకు తగిన కార్యాచరణ రూపొందిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. నిరుపేదలకు సిఎం సహాయనిధి అత్యధికంగా అందిస్తూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ప్రభుత్వం నిలిచిపోతుందన్నారు. వెనుకబడిన పశ్చిమ ప్రాంతం మార్కాపురం నియోజకవర్గానికి గడిచిన ఏడాదిన్నరలో రూ.5 కోట్లకు పైగా సిఎం సహాయనిధి చెక్కులను అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి యువ నేత నారా లోకేష్‌లకు నియోజకవర్గ ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన లబ్ధిదారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. (తరువాయి 4లో...)

## మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో

# ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 11)

పొదిలి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ముందస్తు సంక్రాంతి సంబరాలను సంస్థ కార్యాలయ ఆవరణలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మానవతా సేవా సంస్థ పొదిలి అధ్యక్షులు శావణి వెంకటేశ్వర్లు , కమిటీ సభ్యులు హాజరై వేడుకలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా మహిళల కోసం ముగ్గుల పోటీలు, వివిధ వినోదాత్మక ఆటల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. అలాగే మార్కాపురం నుంచి వచ్చిన కోలాట బృందంతో ప్రత్యేకంగా సంక్రాంతి సంబరాల కోలాట కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రేక్షకులను అలరించారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి మహిళకు పొదిలి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ తరపున చిరు బహుమతులు అందజేశారు.

ఈ సందర్భంగా అధ్యక్షులు శ్రావణి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం సంక్రాంతి వేడుకలు, పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఈ సంవత్సరం పెద్ద ఎత్తున మహిళలు పాల్గొనడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు. (తరువాయి 4లో...)





# బలమే జీవనం.. బలహీనతే మరణం..!

### యువతతోనే నవీన భారతదేశ స్వప్నం సాకారం

### నేడు స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ప్రత్యేక కథనం....



స్వామి వివేకానంద పేరు వింటేనే ఒడలు పులకరిస్తుంది. నవీన భారతదేశ స్వప్నం యువతతోనే సాకారం అవుతుందని స్వామి వివేకానంద బలంగా విశ్వసించారు. దానినే చాటి చెప్పారు. ఆశయ సాధనలో ఎన్నో అవాంతరాలు ఎదురవుతుంటాయని వాటిని ధైర్యంగా అధిగమిస్తూ ముందుకు సాగి విజయాన్ని సొంతం చేసుకోవాలని స్వామి వివేకానంద యువతకు ప్రబోధించారు.

అమెరికా పర్యటనలో అక్కడి అభివృద్ధిని చూసి భారతదేశం కూడా అంతటి అభివృద్ధిని సాధించగలగాలని ఆయన ఆకాంక్షించారు. పాశ్చాత్యుల వైజ్ఞానిక దృష్టిని భారతదేశ ఆధ్యాత్మిక శక్తితో మిళితం చేస్తే అద్భుతాలు సాధించవచ్చునని పేర్కొన్నారు. భారత దేశానికి ఆధ్యాత్మికత గొప్ప వరమని ఆధ్యాత్మికత నశించిన నాడు భారతదేశం కూడా నశించిపోతుందని స్వామి వివేకానంద హెచ్చరికగా తెలిపారు. అమెరికాలోని చికాగోలో జరిగిన సర్వమత సమ్మేళన మహాసభలో స్వామి వివేకానంద . భారతదేశ గొప్పతనం గురించి చాటి చెప్పారు. అమెరికా దేశ ప్రజలను సోదర సోదరీమణులారా అని స్వామి వివేకానంద సంబోధించడం అక్కడివారిని సంభ్రమాశ్చర్యాలకు గురి చేసింది. వారంతా ఆనందంతో ఉబ్బి తబ్బిబ్బయిపోయారు. ఐదు నిమిషాల ఉపన్యాస సమయం కాస్తా కొన్ని గంటల ఉపన్యాస సమయంగా పరిణమించింది. భారతదేశమంటే పాములను కోతులను పట్టుకుని ఆడించే దేశం కాదని ప్రపంచాన్ని ముందుకు నడిపించే శక్తి కలిగిన దేశమని స్వామి వివేకానంద వెల్లడించారు. భారతదేశం గురించి ప్రచారంలో ఉన్న అపోహలను అవాస్తవాలను స్వామి వివేకానంద తొలగించారు. మానవసేవే మాధవ సేవ అని స్వామి గుర్తు చేశారు. ఎవరిని కూడా పాపి అని పిలువ వద్దని హితవు పలికారు. స్త్రీలను గౌరవించవలసిన బాధ్యత పురుష సమాజంపై ఉందని తెలియజేశారు. భారతదేశం ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు మూల కారణాలను స్వామి వివేకానంద ఆనాడే గ్రహించి పరిష్కార మార్గాలను కూడా సూచించారు. తన ఆధ్యాత్మిక గురువైన రామకృష్ణ పరమహంస సాహచర్యంతో స్వామి వివేకానంద జీవితం పూర్తిగా మారిపోయింది. రామకృష్ణ పరమహంస తనపై ఏ బాధ్యతలను అయితే మోపారో వాటిని నెరవేర్చేందుకు స్వామి వివేకానంద కంకణబద్ధులయ్యారు. సమాజానికి పేదల సేవకు తనను తాను అంకితం చేసుకున్నారు. స్వామి వివేకానంద రామకృష్ణ మిషన్ స్థాపించి దాని ద్వారా అనేక కార్యక్రమాలను చేపట్టారు. నేటికీ కూడా ఆ సంస్థ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు జరుగుతూనే ఉన్నాయి. మొదట నాస్తికుడిగా పెంకి ఘటంగా పేరొందిన నరేన్ అనే యువకుడు స్వామి వివేకానందగా ప్రపంచానికి ఎలా ఆదర్శవంతంగా మారాడో తెలుసుకుంటే ఆశ్చర్యం కలుగుతుంది. దేశాభివృద్ధికి యువ శక్తి ఎంత కీలకమో స్వామి వివేకానంద గ్రహించారు. యువత ఉన్నతమైన లక్ష్యాలను ఆదర్శాలను కలిగి ఉండి వాటి సాధనకు పట్టుదలతో కృషి చేయాలని ఆత్మ విశ్వాసాన్ని ఎన్నడూ కోల్పోకూడదని నిరాశా నిస్పృహలను పిరికితనాన్ని భయాన్ని దరిచేరనివ్వకూడదని స్వామి వివేకానంద యువతకు ప్రబోధించారు. “ ఇది నా వల్ల కాదు ” అనే సంశయ స్థితి నుండి “నేను దేనినైనా సాధించ గలను” అనే స్థితికి యువత చేరుకోవాలని (తరువాయి 4లో...)

# బలమే జీవనం..బలహీనతే మరణం..!

స్వామి వివేకానంద ప్రబోధించారు. నైతిక నిష్ఠ కార్య దీక్ష బ్రహ్మచర్యం వంటి విషయాలలో యువత హనుమంతుని ఆదర్శంగా స్వీకరించాలని స్వామి వివేకానంద యువతకు వారి కర్తవ్యాన్ని గుర్తు చేశారు. తాను యువతరం నిజమైన ప్రతినిధినని స్వామి వివేకానంద రుజువు చేసుకున్నారు. భారత ప్రభుత్వం ప్రతి ఏటా జనవరి 12 వ తేదీని స్వామి వివేకానంద జయంతిగా, జాతీయ యువజన దినోత్సవంగా ప్రకటించి అమలు చేస్తున్నది.

రామకృష్ణ పరమహంసకు స్వామి వివేకానంద వంటి ఉత్తమ శిష్యుడు లభించడం., స్వామి వివేకానందకు రామకృష్ణ పరమ హంస వంటి సద్గురువు లభించడం దైవ ఘటన అని చెప్పాలి.

స్వామి వివేకానంద నుడివిన అమృత అద్భుత సూక్తులు :

పిల్లలకు ఉన్నత భావాలను బోధించండి. ఇప్పుడు వారికి మనం చేయాల్సిన సహాయం ఇదే! . తరువాత వారి జీవితాలలో ప్రభావం సహజంగానే ప్రతిఫలిస్తుంది. పేదలకై పరితపించే హృదయం ఉన్నవాడినే మహాత్ముడు అంటాను. అది లేని వాడు దురాత్ముడే! ప్రతి సుఖమూ దుఃఖమనే ముళ్ల కిరీటాన్ని ధరించి మనిషి ముందు ప్రత్యక్ష మవుతుంది. అందువల్ల సుఖాలను కోరుకునే వారు దుఃఖాలను అనుభవించ వలసినదే. ఏ కార్యంలోనైనా ఏకాగ్ర శక్తి ఎంత అధికంగా ఉంటుందో ఆ కార్యం కూడా అంత చక్కగా నిర్వహింప బడుతుంది. అనర్థాలు అన్నీ దుర్బలత అనే ఒక్క మాటలో ఇమిడి ఉన్నాయి. దౌర్బల్యం అనే భావనకు లోనుకాకుండా దేనినైనా ఎదుర్కొంటూ తుది వరకు పట్టు విడవకుండా ఉండే వాడే యోగి. వేయి ఓటములనైనా ఓర్చుకొని పట్టు వదలకుండా ప్రయత్నించినప్పుడే సద్గుణాలను, శీల సంపత్తిని సమకూర్చుకోగలం. జపనీయులు ఆంగ్లేయుల నుండి అన్ని విషయాలు నేర్చుకొని జపనీయులగానే ఉన్నారు. భారతీయులు మాత్రం పాశ్చాత్యులుగా మారాలనే వ్యామోహంలో ఉన్నారు. విధేయత,సంసిద్ధత,కర్తవ్యం మీద ప్రేమ..ఈ మూడూ మీలో ఉంటే మిమ్మల్ని ఏదీ అడ్డుకోలేదు. " మేము దుర్బలులం " అని ఎన్నడూ పలుకకండి. మనం సమస్తం చేయగలం. మనందరిలో ఆ దివ్య శక్తి ఉంది. ఆ దివ్య శక్తి పై విశ్వాసం కలిగి ఉండాలి. నా ధీర యువకులారా ! మీరందరు మహాత్కార్యాలు సాధించడానికై జన్మించారనే విశ్వాసాన్ని కలిగి ఉండండి. కుక్క పిల్లల అరుపులు మిమ్మల్ని భయ పెట్టకుండు గాక. ఆకాశం నుండి పిడుగులు పడ్డా కూడా చలించకుందురు గాక. లెండి! కార్యోన్ముఖులు కండి!! " ప్రతి వ్యక్తి పురోగతికి, ప్రతి దేశాభివృద్ధికి మూడు విషయాలు అవసరం. అవి..నిస్వార్థ పరత్వానికి ఉన్న అఖండ శక్తిలో దృఢ విశ్వాసం. అసూయ, అనుమానాలు లేక పోవడం. పవిత్రంగా ఉండేందుకు ప్రయత్నిస్తూ పరహితానికై పాటుబడే వారందరికీ తోడ్పడడం. బృహత్కార్యాలన్నీ బ్రహ్మాండమైన అవరోధాలను అధిగమించినప్పుడే సాధ్యం అవుతాయి. సజీవ దైవాలను సేవించండి. అంధుడు, పేదవాడు, వికలాంగుడు, దుర్బలుడు, క్రూరుడు, ఇలా వివిధ రూపాలలో భగవంతుడు నీ వద్దకు వస్తాడు. నీవు నిజంగా ఇతరుల మంచిని కోరితే, స్వార్థం నీలో లేశమైనా లేకపోతే విశ్వమంతా ఏకమైఎదిరించినా నీలోని దైవ శక్తి ముందు నిలువ లేక నశించి పోవలసినదే. పేరు ప్రతిష్ఠలను.. ఇతరులపై ఆధిపత్యాన్ని ఆశించకుండా పని చేద్దాం. కామ క్రోధాలు, పేరాశల బంధ త్రయాన్ని విచ్ఛిన్నం చేద్దాం. ఓ సింహాల్లారా!! లేవండి. గొర్రెలమనే భ్రాంతిని విదిల్చి పారేయండి. మీరు నిత్యులు, ముక్తులు, పునీతులు. అమృత పుత్రులు. విద్యావంతులై పవిత్రతకు ప్రతి రూపాలైన మాతృ మూర్తుల గృహ సీమలు మాత్రమే చిరస్మరణీయులకు జన్మ స్థానాలుగా వెలుగొందుతాయి. స్వామి వివేకానంద ప్రబోధాలు మనలోని మానసిక దౌర్బల్యాన్ని తొలగించి ఆత్మ విశ్వాసాన్ని ప్రోది చేస్తాయి. కర్తవ్యాన్ని గుర్తు చేస్తాయి. మనం పుట్టింది కాలక్షేపపు పనుల కోసం కాదని జీవితాన్ని వెలుగు బాటలో పయనింప చేయడం కోసమనే సత్యాన్ని ఎరుక పరుస్తాయి. వ్యర్థంగా పుట్టి వ్యర్థంగా చచ్చేకన్నా దీన జనుల సేవలో తరించమని ప్రబోధిస్తాయి. నిజంగా స్వామి వివేకానంద ప్రబోధాలను మనం అర్థం చేసుకుని ఆచరిస్తే జీవితాలు చరితార్థం అవుతాయి. సమాజంలో అంతరాలు..అంతర్యుద్ధాలు..ఒకరినొకరు దోచుకోవడం ,ద్వేషించడం అంతరిస్తాయి. ప్రతి మనిషి కారుణ్య హృదయుడవుతాడు. భగవంతుని ప్రతిరూపమై భాసిల్లుతాడు.

మరి మనలో ఉందా ఆ సత్తా? ఉంటే..స్వామి వివేకానంద ధీర గంభీర వాణిని విందాం. చెత్త విషయాలతో మనసును కలుషితం చేసుకునేకన్నా స్వామి వివేకానంద ప్రబోధాలను పాటించి అమృత పుత్రులము, అమృత హృదయులము అవుదాం.

(ఎంవిఎస్ శాస్త్రి, ఒంగోలు 9948409528)

# దానాల్లోకెల్లా విద్యాదానం గొప్పది

## రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి, డోలా











# ఏడాదిన్నరలో 500 మందికి రూ.5 కోట్లకు పైగా సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ







# మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

















# బాల విహార్ శిక్షణా తరగతులలో ప్రతిభ చాటిన విద్యార్థులు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 11)

ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరి పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం చిన్మయ మిషన్ తోడ్పాటుతో ఆదివారం శ్రీగిరి దేవస్థానం గోశాల భవనంలో నిర్వహించిన శ్రీగిరి బాల విహార్ శిక్షణా తరగతుల్లో పాల్గొన్న విద్యార్థులు భగవద్గీత హనుమాన్ చాలీసా గోవింద నామాలు వంటి వాటితో పాటు నీతి పద్యాలు పురాణ కథలు పురాణ పాత్రలు రామాయణం బొమ్మల పుస్తకానికి రంగులు వేయడం వంటి అంశాలలో చక్కటి ప్రతిభను కనబరిచారు. ఆదివారం జరిగిన శిక్షణ తరగతులకు శ్రీగిరి దేవస్థానం వేద పండితులు పి భాను ప్రకాష్‌శర్మ, భాగవత ప్రచార సేవా సమితి అధ్యక్షులు ఎంవిఎస్ శాస్త్రి ఆధ్వర్యంలో నిర్వహించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పిల్లలకు సదాచారాన్ని, ఉత్తమ సంస్కారాలను అలవాటు చేసినట్లయితే వారు తమ జీవితంలో ఉన్నత స్థాయిని అందుకోగలుగుతారని తెలిపారు. అలాగే ప్రతి ఆదివారం శ్రీగిరి గో క్షేత్ర భవన్‌లో ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు జరిగే బాలవిహార్ శిక్షణా తరగతుల్లో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. తల్లిదండ్రులు గురువులు భగవంతుని ప్రతిరూపాలని వారి పాదాలకు నమస్కరించడం ద్వారా భగవంతుని కృపకు అనుగ్రహానికి పిల్లలు పాత్రులు కాగలుగుతారని కార్యక్రమ నిర్వాహకులు తెలియజెప్పారు. మరో దివ్య తిరుమలగా పేరొందిన శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ నిర్మాణ విశేషాలను శ్రీ గిరి దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త ఆలూరు వెంకట రమణారావు కృషిని కార్యక్రమ నిర్వాహకులు వివరించారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి తదితరులు కార్యక్రమాలను పర్యవేక్షించారు.



# అఖిల భారత రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ముగిసిన వాలీబాల్ టోర్నమెంట్

## పోటీలను ప్రారంభించిన అర్బన్ సీఐ లింగప్ప





(షణ్ముఖ వెలుగు, బద్వేల్, జనవరి 11)

క్రీడలతో యువతను ప్రోత్సహించి వారిలో స్ఫూర్తిని నింపాలని బద్వేలు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ లింగప్ప అన్నారు ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ బాలురు హైస్కూల్లో అఖిలభారత రెడ్డి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, నాగేండ్ల వెంకటసుబ్బారెడ్డి, ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్. లింగప్ప, డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లి జగన్మోహన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా సిఐ లింగప్ప మాట్లాడుతూ ముందస్తు సంక్రాంతి సంబరాలలో భాగంగా ఏర్పాటుచేసిన ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం సంతోషకరమని క్రీడల ద్వారా యువతలో మంచి ఉత్తేజాన్ని నింపుటకు దోహదపడతాయని వారన్నారు, అనంతరం డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ యువతకు శారీరకంగా మంచి నడవడికకు క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన అఖిలభారత రెడ్డి సంఘం కమిటీకి అభినందనలు తెలిపారు. అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు,నాగెండ్ల వెంకటసుబ్బారెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు నరసింహారెడ్డిలు మాట్లాడుతూ ఈ యొక్క కార్యక్రమానికి సహకరించిన దాతలు చంద్రగిరి ప్రహ్లాదరెడ్డి, పెద్దిరెడ్డి విజయ నరసింహారెడ్డి, దేవిరెడ్డి తులసిరెడ్డి, ఎర్రం రెడ్డిలకు, పోటీలు అడుటకు సహకరించిన బాలుర ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూన్నామన్నారు. అదే విధంగా రాబోయే కాలంలో అఖిలభారత రెడ్డి సంఘం తరపున రాష్ట్రస్థాయిలో ఎన్నో క్రీడా పోటీలను, సామాజిక కార్యక్రమాలను చేస్తామని తెలిపారు ఈ సందర్భంగా పోటీలలో గెలుపొందిన వారికి, బద్వేల్ పట్టణానికి చెందిన నంది పల్లె సుభాన్ టీంకు ప్రథమ, బద్వేల్ బాలుర హై స్కూల్ కు చెందిన టీంకు ద్వితీయ, సిక్స్ స్టార్ సాయి టీం, తృతీయ బహుమతులను అఖిలభారత రెడ్డి సంఘం బద్వేలు సభ్యుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరెడ్డి విజయ నరసింహారెడ్డి, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు, సరస్వతి, జిల్లా కార్యదర్శి మాచూపల్లి వెంకటకృష్ణారెడ్డి, నియోజకవర్గ ఉపాధ్యక్షులు వెంకట శివారెడ్డి, బద్వేలు మండల అధ్యక్షులు బిజువేముల రమణారెడ్డి, పట్టణ ప్రజలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# చీమకుర్తి హరిహర క్షేత్రంలో ఘనంగా గంగాళోత్సవం





### విశేష అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చిన గోదా రంగ నాథ స్వామి

### అమ్మవారికి గంగాలోత్సవం నిర్వహించిన లక్ష్మీ పద్మావతి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 11)

ధనుర్మాసం సందర్భంగా చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో జరిగిన శ్రీ గోదా దేవి అమ్మవారికి గంగాళోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. శిద్దా లక్ష్మీ పద్మావతి నేతృత్వంలో జరిగిన వేడుకల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. మర్చిపోయిన మన హిందు పండగ సాంప్రదాయాలను నేటి తరాలకు గుర్తు చేస్తూ లక్ష్మీ పద్మావతి ఈ వేడుకలు వైభవంగా నిర్వహించి హిందు పండగ విశిష్టతను, సంప్రదాయాలను చాటి చెప్పారు. శ్రీరంగం దేవస్థానంలో నిర్వహించే విధంగా ఈ వేడుకలు నిర్వహించడం విశేషంగా చెప్పవచ్చని ఆలయ అర్చకులు తెలిపారు. ధనుర్మాసం ఆదివారం శ్రీ హరిహర క్షేత్రం మహిళలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారిని, స్వామి వారిని దర్శించుకున్నారు.

ప్రత్యేక పూజలు నిర్వహించిన శిద్దా లక్ష్మీ పద్మావతి వారి కుటుంబ సభ్యులు : ధనుర్మాసం సందర్భంగా చిమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో ఆదివారం శిద్దా లక్ష్మీ పద్మావతి క్షేత్రంలో వేంచేసివున్న సర్వ దేవతలకు విశేష పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు. శిద్దా లక్ష్మీ పద్మావతి, సువాసినిలతో కలసి గోదాదేవికి సంప్రదాయ పద్ధతిలో గంగాళోత్సవంతో పాటుగా కూడరై ప్రసాదం నైవేద్యం సమర్పించారు. అమ్మవారి కీర్తనలను, భజనలు చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో సాక్యత్తూ వైకుంఠం తలపించింది. ధనుర్మాసం సందర్భంగా క్షేత్రంలో వేంచేసి ఉన్న శ్రీ గోదా దేవి సమేత శ్రీ రంగనాథ స్వామి వారికి ప్రాతకాలంలో స్వామివారికి, అమ్మవారికి తిరుప్పళ్లాండు, తిరుప్పాల్లెలుచి, తిరుప్పావై పారాయణం ప్రథమ ఆరాధన, పూజ, అర్చన పూలతో అలంకారం, నైవేద్యం, హారతి, సాత్తుమోరై 27వ పాశురం సమర్పణ నిర్వహించారు. గంగాళోత్సవం శాశ్వత ఉభయ దాతలుగా పువ్వాడ లక్ష్మి నరసింహ స్వామి, సౌజన్య దంపతులు వ్యవహారించారు. ఆర్యవైశ్య మహిళా అధ్యక్షురాలు సువర్ణ, పల్లపోతు పద్మ, అరుణ, ఆర్యవైశ్య వాసవి మహిళా సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శిద్దా వెంకటేశ్వర్లు, శ్రీమతి వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాదాలు, ఉచిత బస్ సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్యం శర్మ, హరి కుమారాచార్యులు, హరికృష్ణ శర్మ, తదితరులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.







# అధిక ధరలకు టిక్కెట్ అమ్మకుండా చర్యలు

### రవాణా శాఖ కమిషనర్ మణికుమార్ సిన్హా





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జనవరి 11)

సంక్రాంతి పండగ జరగునందుకు దూర ప్రాంతాల నుంచి సొంత ప్రాంతాలకు అధిక సంఖ్య ప్రజలు ప్రయాణించడం వల్ల ఏర్పడే అధిక డిమాండ్ నేపథ్యంలో ప్రైవేట్ ట్రావెల్ బస్సులు యాజమాన్యాలు అధిక ధరలు టికెట్ అమ్మకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని రవాణా శాఖ కమిషనర్ మణికుమార్ సిన్హా తెలిపారని మార్కాపురం జిల్లా రవాణా శాఖ అధికారి కుమారి వై చందన తెలిపారు. మార్కాపురం జిల్లా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏ మాధవరావు ఆదివారం తెల్లవారుజామున ప్రైవేట్ ట్రావెల్ బస్సులపై ఆకస్మిక తనిఖీలు చేయడం జరిగింది. ఈ తనిఖీల భాగంగా డ్రైవర్స్‌కి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేయడం జరిగింది. డ్రైవర్స్ ఎవరైనా గాని మద్యం సేవించి వాన నడిపితే జరిమానాలతో పాటు జైలు శిక్ష గాని విధిస్తామని డ్రైవర్స్‌కి తెలిపారు. అలాగే ట్రావెల్ బస్సులో ప్రయాణించే ప్రయాణికులు దగ్గర్నుంచి టిక్కెట్టు ఎంత మొత్తంలో వసూలు చేస్తున్నారు వాళ్ళని అడిగి తెలుసుకోవడం జరిగింది, ట్రావెల్ బస్సు యాజమాన్యాలకి ఆర్టీసీ నిర్దేశించిన ధరలకంటే 50% మాత్రమే గరిష్ట ధరలు నిర్ణయించి అంతకంటే ఎక్కువ ధరలు టికెట్లు అమ్ముతే ప్రైవేట్ బస్సులు యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రవాణా శాఖ నిర్ణయించారు. ఆర్‌టిజిఎస్ ద్వారా జిల్లాలో రవాణా శాఖ అధికారులు, అభిబస్, రెడ్ బస్, యాప్స్ ద్వారా బస్సు ధరలు నిరంతరం పర్యవేక్షిస్తూ అధిక ధరలు వసూలు చేసిన బస్సు యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ప్రతిరోజు ప్రైవేట్ ట్రావెల్ బస్సులపై చెకింగ్ నిర్వహిస్తామని తెలిపారు.

# ముందస్తు సంక్రాంతి సంబరాల్లో నాగభూషణం కళాశాల విద్యార్థులు

(షణ్ముఖ వెలుగు, బద్వేల్, జనవరి 11)

సంస్కృతి, సంప్రదాయాలని గౌరవిస్తూ వాటిని పాటించడం లో కళాశాల ఎప్పుడూ ముందుంటుందని కళాశాల పరిపాల అధికారి రాచపుడి వెంకట సాయి కృష్ణ అన్నారు. నేడు శ్రీ రాచపూడి నాగభూషణం డిగ్రీ, పీజీ (అటానమస్) కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులకు ముగ్గుల పోటీల ను నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందించారు. సాశీప్రదాయ వేషధారణతో బోగి మంటలు, రంగవల్లికలు, గొబ్బిల్ల తో కళాశాల ప్రాంగణం పండుగ వాతావరణంతో కన్నుల విందుగా మారింది. విద్యార్థి ధరించిన హరిదాసు వేషధారణ అందరిని ఆకట్టుకుశీది. కోలాటం, సాంప్రదాయ నృత్యాలతో విద్యార్థులు అలరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వినోద్ కుమార్, కళాశాల లెఫ్టినెంట్ బాల ఓబులేసు, హెల్త్ సైన్సెస్ ఇన్చార్జి షాహిన, ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ అశోక్, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీ దేవి, సిఓఈ డాక్టర్ రామసుధ, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.










## కేంద్రమంత్రి, ఎమ్మెల్సీలతో బీజేపీ నేత డాక్టర్ ఏలూరి భేటీ



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 11)

పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో జరిగిన ఓ ప్రైవేట్ కార్యక్రమంలో కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, అలాగే భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్సీ సోము వీర్రాజుని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హిందూ పండగలు, భారతీయ సంప్రదాయాలు, సంస్కృతి పరిరక్షణపై సుదీర్ఘంగా చర్చించారు. దేశ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడడంలో పండగలు, సంప్రదాయాల పాత్ర ఎంతో కీలకమని ఏలూరి అభిప్రాయపడ్డారు. యువతకు హిందూ సంస్కృతి సంప్రదాయాల గొప్పతనాన్ని తెలియజేయాల్సిన అవసరం ఉందని, భారతీయ విలువలను కాపాడడంలో బీజేపీ నిరంతరం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.

## వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన ప్రకాశం జిల్లా పోలీసులు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 11)

స్వాతంత్ర్య సమరయోధుడు, ధైర్య సాహసాలకు ప్రతీక అయిన వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఏఆర్ ఆఫీస్ ప్రాంగణంలో పోలీస్ అధికారులు, సిబ్బంది వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వడ్డే ఓబన్న సామాజిక న్యాయం, స్వాతంత్ర్య స్ఫూర్తితో ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడని పోలీసులు పేర్కొన్నారు. వారి ధైర్యం, త్యాగం నేటి తరాలకు ఆదర్శప్రాయమని తెలిపారు. సామాజిక సమానత్వం, న్యాయం కోసం వారు చేసిన పోరాటం ప్రతి ఒక్కరినీ ప్రేరేపించేదిగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని వడ్డే ఓబన్న సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సీతారామరెడ్డి, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

### అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు పిజిఆర్ఎస్ కు హాజరు కావాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోదకుమార్



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 11)

ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ప్రజలు అందజేసిన సమస్యల అర్జీల పై ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వి వినోద్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించడం జరుగుతుందని, జిల్లా కలెక్టరేట్‌తో పాటుగా ప్రతి రెవెన్యూ డివిజన్‌లో మండల తహశీల్దార్ల కార్యాలయాలల్లోను తహశీల్దార్లు, ఎంపీడిఓలు ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. అర్జీదారులు అందజేసిన అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునని, మీకోసం వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని, పిజిఆర్ఎస్ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు తప్పకుండా హాజరు కావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# బ్రిటిష్ పాలకులకు సహాల్‌గా నిలిచిన నాయకుడు వడ్డే ఓబన్న

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్




(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 11)

పంటలు పండని సమయంలో పన్నులు చెల్లించాలని ప్రజలపై దౌర్జన్యం చేస్తున్న బ్రిటిష్ పాలకుల కు సహాల్గా నిలిచి ఎదిరించిన నాయకుడు వడ్డే ఓబన్నని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఉత్తర్వుల మేరకు ఆదివారం ఉదయం జిల్లా కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్ నందు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ బాపట్ల వారి అద్వర్యం స్వాతంత్ర్య సమర యోధుడు వడ్డే ఓబన్న 219వ జయంతి సందర్భంగా వడ్డే ఓబన్న చిత్ర పటానికి డిఆర్ఓ జి గంగాధర్ గౌడ్, బి సి సంక్షేమ శాఖ డి డి శివలీలా, రాష్ట్ర వడ్డెర కార్పోరేషన్ డైరెక్టర్ అంజమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలసి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్రిటీష్ వ్యతిరేక పోరాటం బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ విధించిన అధిక శిస్తులు, గ్రామ పెద్దల జీతభత్యాల నిలుపుదల, కరువు, పంట నష్టాల వల్ల రేనాటి ప్రాంత ప్రజలు అణచివేతకు గురయ్యారైనా సందర్భంగా బ్రిటిష్ వారి తో పోరాటం చేసిన గొప్ప నాయకుడు వడ్డే ఓబన్న ని తెలిపారు. తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న చరిత్ర చిరస్మరణీయమని, ఆయన జీవితం అందరికీ ఆదర్శమని, ఆయన విలువలు, సూచనలు నేటితరం నాయకులు యువత ఆదర్శింగా తీసుకొని ముందుకు వెళ్ళాలన్నారు. కర్నూలు జిల్లా (ప్రస్తుతం నంద్యాల జిల్లా)లోని నొస్సం గ్రామంలో వడ్డె సుబ్బయ్య, సుబ్బమ్మ దంపతులకు1807 జనవరి 11న జన్మించారు. సంచార జాతికి చెందిన వడ్డెర కులానికి చెందినవారు వీరుడువడ్డే ఓబన్న (సుమారు 1807-1847) తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు, రేనాటి వీరుడు, ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి ముఖ్య సేనాధిపతి, మరియు బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన వడ్డెర కులానికి చెందినవారు, సిపాయిల తిరుగుబాటుకు కంటే ముందే పోరాటం చేసి, 1846-47లో జరిగిన పోరాటంలో వీరమరణం పొందారు, ఆయన చరిత్రను పునరుద్ధరించడానికి, మరుగునపడిపోయింది. పునరుద్ధరణ ఇటీవలి కాలంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఆయనను తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడిగా గుర్తించి, జనవరి 11న అధికారికంగా జయంతి వేడుకలు నిర్వహిస్తున్నాయి. ఓబన్న పోరాటం సిపాయిల తిరుగుబాటుకు ముందే జరగడం, వడ్డెర వంటి సంచార జాతుల వారు స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించారని తెలియజేస్తుంది. ఆయన జీవితం, పోరాటం నేటి యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని, సమాజ నిర్మాణానికి కృషి చేయాలని డిఆర్ఓ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర వడ్డెర కార్పోరేషన్ డైరెక్టర్ అంజమ్మ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సేనాధిపతి వడ్డే ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామానికి ముందే దక్షిణ భారతదేశంలో బ్రిటీష్ వలస పాలకుల ఆగడాలు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా మొట్టమొదటి స్వాతంత్ర్య పోరాటం జరిపిన రేనాటి యోధుడుని, ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి మిత్రుడు, జీవితంలోను, పోరాటంలోను, మరణంలోను స్నేహితుడి వెంట నిలిచిన వీరుడు వడ్డే ఓబన్న జయంతి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షుడు వేణు, జిల్లా బి సి సంక్షేమ, సాధికారత అధికారిణి కుమారి శివలీలా, ఉప కలెక్టర్ లవన్న, డిపిఓ యల్




స్ఫూర్తిని పంచడానికి ప్రభుత్వము జయంతి వేడుకలు నిర్వహిస్తున్నాయిని తెలిపారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ మాట్లాడుతూ సుమారు 39 ఏళ్ల వయసులో 1846-47 మధ్య జరిగిన పోరాటంలో వీరోచితంగా పోరాడుతూ అమరులయ్యారు. బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడినా, చరిత్రలో ఆయన పాత్ర

ప్రభాకరరావు, డియంహెచ్ఓ డాక్టర్ విజయమ్మ, సివిల్ సప్లైస్ డియం శ్రీలక్ష్మి, డ్వామా పిడి విజయలక్ష్మి, డిసిహెచ్ ఎస్ డాక్టర్ పద్మావతి, గృహ నిర్మాణ సంస్థ పిడి వెంకటేశ్వరరావు, డిఎస్ఓ బాషా, వివిధ శాఖల జిల్లా అధికారులు, జిల్లాలోని బిసి సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు ఆణిముత్యాలకు ఏడుగుండ్లపాడులో ఆత్మీయ సత్కారం










(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 11)

ఏడుగుండ్లపాడు గ్రామ గౌరవాన్ని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టిన ముగ్గురు ఆణిముత్యాలకు ఆదివారం ఏడుగుండ్లపాడు గ్రామంలో ఆలా చెంచయ్య సభా ప్రాంగణంలో ఆత్మీయ సత్కారం కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రపంచంలోకెల్లా ఎత్తైన చినాబ్ రైల్వే బ్రిడ్జి నిర్మాణం ఇంజనీర్ గాలి మాధవిలతకి రామానుజ విగ్రహ రూపశిల్పి డి నాగవరప్రసాద్‌కి ఇంటిలిసాఫ్ట్ సీఈవో, యూఎస్ ఇండియా చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు మండువ సతీష్‌కి గ్రామస్తులంతా కలిసి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఏడుగుండ్లపాడు గ్రామంలో 42 సంవత్సరాలు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులుగా పని చేసిన దగ్గుపాటి వెంకట్రావు దంపతులకు కూడా ఆయన శిష్యులంతా కలిసి సన్మానం చేశారు. ఈ సందర్భంగా రామోజీ ఎక్సలెన్స్ అవార్డు గ్రహీత గాలి మాధవి లత మాట్లాడుతూ సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ బెంగళూరు ప్రొఫెసర్ గా చీనాబ్ రైల్వే నిర్మాణ ఇంజనీర్ గా పనిచేసే అవకాశం ఈ గ్రామంలోని ప్రేరణ పూర్వకమైన వాతావరణం కల్పించిందని కావున తన వ్యక్తిగత విజయం ఈ గ్రామానికి అంకితం అని చెప్పారు. అమెరికా వెళ్లి ఒక స్టార్టప్ కంపెనీ పెట్టి ఐటీ సర్వేవలెన్సు ప్రోగ్రాం కింద 2500 ఐటి కంపెనీలను ఒకే తాటి కిందకు తెచ్చి ఎందరో యువకులకు స్ఫూర్తి ప్రధాత అయిన మండవ సతీష్ మాట్లాడుతూ ఈ ఊరి స్కూలులో చదివి దేశం కానీ దేశంలో ఒక సాఫ్ట్వేర్ కంపెనీ మొదలుపెట్టి విజయవంతం చేయడానికి కావలిసిన ఆత్మస్థైతం ఏడుగుండ్లపాడు నుంచి వచ్చిందని చెప్పారు. ఇక్కడ మనుషులు తన కష్ట సమయాల్లో వెన్నంటే ఉన్నారని కూడా చెప్పారు. ఇక్కడ నాటకాలు వేసే సమయంలో నేర్చుకున్న అంశాలే తన విద్యను మెరుగు పరుచుకోవడానికి ఉపకరించాయన్నారు. శిల్పశాస్త్రాన్ని అందరికీ అందుబాటులో తెచ్చేందుకు స్థాపత్య వేద ఫౌండేషన్ స్థాపించి దానిద్వారా శిల్ప నిర్మాణాన్ని మరింత మందికి అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తున్నానని చెప్పారు. ఈ కార్యక్రమానికి విశ్రాంతి ఉపాధ్యాయులు మండువ వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఊరి పెద్దలు మండవ హరిప్రసాద్‌రావు, చింతా పురుషోత్తమరెడ్డి, పాల్గొన్నారు. నిర్వాహక కమిటీ సభ్యులు డి అంజిరెడ్డి, మండవ రామాంజనేయులు, మేదూరీ నాగేశ్వరరావులు పాల్గొన్నారు.



# గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలి

## ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి డిమాండ్



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 11)**

గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలన కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో ఐద్వా, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో డ్రగ్స్‌ను అరికట్టాలి – యువత భవిష్యత్తును కాపాడాలి అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ మద్యం మత్తు పదార్థాలు సమాజంలో విచ్చలవిడిగా పెరిగిపోతున్నాయని, కుటుంబాలు గుళ్ళవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యవసర వస్తువులైనా ప్రజలకు అన్నివేళలా దొరకవేమో కానీ, పాలకుల పుణ్యమా అని డ్రగ్స్ మాత్రం అన్ని చోట్లా, అన్ని వేళల్లో అందుబాటులోకి వచ్చాయని అన్నారు. ఒకప్పుడు చాటుమాటుగా సాగే ఈ డ్రగ్స్ వ్యవహారం నేడు నడిబజారుకెక్కిందని, చాక్లెట్లు బిస్కెట్లు, రకరకాల రూపాల్లోకి వచ్చి అడ్డం, ఆపు లేకుండా అమ్మకాలు, వినియోగం జరుగుతున్నదని అన్నారు. రాజకీయ నాయకుల అండతో ఇదో పెద్ద వ్యాపార సామ్రాజ్యంగా మారిందని అన్నారు. అనధికారిక లెక్కల ప్రకారం రాష్ట్రంలో 10వేల ఎకరాల్లో గంజాయి సాగౌతున్నదని పత్రికల ద్వారా మీడియా ద్వారా తెలుస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఏడాదికి సుమారుగా 25 వేల కోట్ల రూపాయల మత్తు పదార్థాల వ్యాపారం జరుగుతున్నట్లు కొందరు అధికారులు చెబుతున్నారని ఆమె అన్నారు. డ్రగ్స్ గంజాయి ఇతర మాదకద్రవ్యాలు యువత విద్యార్థుల జీవితాలను చిత్తు చేస్తున్నాయని, అనేక దుష్పరిణామాలకు ఇవి కారణమవుతున్నాయని అన్నారు. వీటిని నిర్మూలించకపోతే యువత భవిష్యత్తే కాదు, రాష్ట్ర భవిష్యత్తు కూడా ప్రమాదకరంగా మారుతుంది అనటంలో అతిశయోక్తి లేదని అన్నారు. ఇంత విచ్చలవిడిగా పెరగటానికి గంజాయి మాఫియా కు పాలక పార్టీల యొక్క అండదండలే ప్రధాన కారణమని అన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఈ మాఫియా ఆ పార్టీలో చేరి అధికార యంత్రాంగం అండదండలతో తమ సామ్రాజ్యాన్ని విస్తరించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పసి పిల్లలను, యువకులను పావులుగా వాడుకొని డ్రగ్స్ వ్యాపారాన్ని సాగిస్తున్నారని అన్నారు. ప్రభుత్వాలు చిత్తశుద్ధితో వీటి నిర్మూలనకు తగిన ప్రణాళిక రూపొందించాలని డిమాండ్ చేశారు. గంజాయి మత్తు పదార్థాలు నిర్మూలన కోసం పనిచేస్తూ ఆ మాఫియా అమానుష హత్యాకాండ కు గురైన పెంచలయ్య జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని ఆమె అన్నారు. మరొకరు ఈ మాఫియా దాడులకు గురికాకుండా ప్రభుత్వం తగిన శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ప్రజలు, ప్రజాతంత్ర వాదులు యువతలో అవేర్నెస్ తెచ్చేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు ఎం. విజయ మాట్లాడుతూ డ్రగ్స్ గంజాయి ముఠాలను నిత్యం అరెస్టు చేస్తున్నట్లు ఒకవైపు కనిపిస్తున్నా, మరొకవైపు క్వింటాళ్లు క్వింటాళ్లు గంజాయి ఏదేచ్ఛగా సమాజంలోకి ప్రవహిస్తున్నదని అన్నారు. ఇవి ఇతర రాష్ట్రాల నుండి, విదేశాల నుండి కూడా అక్రమ మార్గాల్లో పెద్ద ఎత్తున రాష్ట్రంలోకి దిగుమతి అవుతున్నాయని ఆమె అన్నారు. ఇంత పెద్ద స్థాయిలో గంజాయి డ్రగ్స్ విస్తరిస్తుంటే వీటిని అడ్డుకునేందుకు ప్రభుత్వాలు ఈగల్‌టీంలు, హోం శాఖ ద్వారా చేస్తున్న ప్రయత్నాలు తగిన స్థాయిలో లేవని అన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కెవి పిచ్చయ్య మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు, అకృత్యాలపై ఉద్యమాలు చేపట్టాల్సిన యువత గంజాయి మత్తెక్కి కన్ను మిన్ను కానక ఏమి చేస్తున్నారో తెలియని స్థితిలోకి చేరుతున్నారని అన్నారు. తమ వ్యసనాలకు, అవసరాలకు కావలసిన డబ్బులు కోసం కుటుంబ సభ్యులపై ఎంతటి దారుణాలకైనా తెగబడుతున్నారని, దొంగతనాలకు సైతం దిగుతున్నారని అన్నారు. మద్యం మత్తు పదార్థాల నిర్మూలన కోసం విశాల ఐక్య ఉద్యమాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి వీరాస్వామి మాట్లాడుతూ డ్రగ్స్ విచ్చలవిడిగా పెరగటానికి పాలక పార్టీలే కారణమని అన్నారు. ఇటీవల బీజేపీ ఎమ్మెల్యే కుమారుడు డ్రగ్స్ సేవిస్తూ పోలీసులకు పట్టు పడ్డారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా న్యాయవాది ఎస్కె మోబీనా, ఐద్వా నగర కార్యదర్శి జి ఆదిలక్ష్మి, నగర నాయకులు కే రాజేశ్వరి, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు జవ్వాజి రాజు, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు పి కిరణ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, జి రమేష్, కే యోబు, బి రత్నం, తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన మండల టీడీపీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి



**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జనవరి 11)**

మండలంలోని సీతారాంపురం గ్రామంలో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సారథ్యంలో మండల పార్టీ అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి అధ్యక్షతన సీతారాంపురం గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంటు ఆ గ్రామ పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి ఈ క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఉపాధ్యక్షుడు చీకటి వెంకటసుబ్బయ్య, మండల నాయకులు సుమిత్రా తిరుపతిరెడ్డి, కూటగుండ్ల గ్రామ పార్టీ అధ్యక్షుడు దేవిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, మండల రైతు అధ్యక్షులు వెంకటసుబ్బారెడ్డి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జిలాని, నియోజకవర్గ మైనార్టీ మెంబర్ షేక్ మస్తాన్, బూత్ ఇన్చార్జి పటాన్ నాయబ్ రసూల్, యూత్ అధ్యక్షుడు రవితేజ, టోర్నమెంట్ మేనేజ్మెంట్ సభ్యులు పాల్గొన్నారు. టోర్నమెంట్‌ను ప్రారంభించిన మండల పార్టీ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి కి గ్రామ పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి అభినందనలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో గ్రామంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వచ్చే నెలలో హౌస్ బోట్లు ప్రారంభం

### సంబంధిత అధికారులతో కలసి ఫీల్డ్ సర్వే చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్



**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 11)**

ఏపీటీడీసీ ఆధ్వర్యంలో బాపట్ల మండలం,సూర్య లంక బీచ్ నందు టూరిజం హౌస్ బోట్లును త్వరలో ప్రారంభించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. బోట్లు ప్రారంభానికి సంబంధించి ముందస్తులో భాగంగా ఆదివారం ఆయన సూర్యలంక ఆదర్శ నగర్ వంతెన నుంచి నిజాంపట్నం హార్బర్ వరకు మోటారైజ్డ్ బోటులో ప్రయాణించి ఆ ప్రాంతంలోని పేరాలి డ్రెయిన్, పొగరు, నిజాంపట్నం హార్బర్ వరకు పరిసరాల పరిస్థితులను పరిశీలిస్తూ ట్రియల్ రన్ ఫీల్డ్ సర్వేని పర్యాటక, పంచాయతీ రాజ్, జలవనరులు, అటవీ, అగ్నిమాపక శాఖల అధికారులతో కలసి నిజాంపట్నం ఫిషింగ్ హార్బర్ వరకు జిల్లా కలెక్టర్ బోట్లలో ప్రయాణించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పొగరు వద్ద పర్యాటకుల కోసం వాక్‌వేలు ఏర్పాటు చేయాలని, ఆదర్శ నగర్ వద్ద జెట్టి నిర్మాణాన్ని త్వరగా ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదర్శ నగర్ నుంచి నిజాంపట్నం వరకు కెనాల్ చుట్టూ బ్యూటిషన్ పెంపు చర్యలు తీసుకోవాలని, పర్యాటకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని టూరిజం అధికారులకు సూచించారు. వన్ హెచ్ బి సామర్థ్యం కలిగిన బోట్లను, ఫిబ్రవరిలో ఆరు బెడ్స్ సామర్థ్యం గల హౌస్ బోటు, రెండు బెడ్స్ సామర్థ్యం గల హౌస్ బోటు ప్రారంభించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. ప్రయాణంలో కలెక్టర్ పెద్దపులుగువారిపాలెం వద్ద చేపల వేట సాగిస్తున్న కర్లపాలెం మండలం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన నక్క శ్రీను--వెంకటేశ్వరమ్మ దంపతులను కలుసుకుని వారి జీవన సితి గతులు వారి స్థితులు, ఆదాయం, వైద్య సదుపాయాలపై వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వారు రోజు వారీగా ఎన్ని చేపలు పడుతారు, ఎంత ఆదాయం వస్తుంది, వారి జీవన పరిస్థితిని తెలుసుకున్నారు. నిజాంపట్నం ఫిషింగ్ హార్బర్‌లో సముద్రం నుంచి వేట ముగించుకుని వచ్చిన మత్స్యకారులతో చేపల అమ్మకొనుట కు మార్కెటింగ్ సౌకర్యం, చేపల వేటకు వెళ్లి సముద్రంలో ఎన్ని రోజులు ఉంటారు. అక్కడ ఏమైనా ప్రమాదాలు జరిగితే పరిస్థితులు వంటి అంశాల పై మత్స్యకారులతో చర్చించారు. కలెక్టర్ ప్రతిపాదిత ఆక్వా టూరిజం పార్క్‌ను వేగంగా అభివృద్ధి చేసి స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీటీడీసీ విజయవాడ జనరల్ మేనేజర్ నాంచారయ్య, డీపీఓ ఎల్ ప్రభాకర్‌రావ్, జలవనరులశాఖ ఈఈ ధనలక్ష్మి, జిల్లా అగ్నిమాపక అధికారి కె వినయ్, బాపట్ల తహసీల్దార్ సలీమా, ఎంపీడీఓ బాబురావు, తదితరులు పాల్గొన్నారు.









## నేడు కలెక్టరేట్ వద్ద ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### ఇంచార్జి జిల్లా కలెక్టర్ పి రాజాబాబు




**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 11)**

మార్కాపురం జిల్లా కేంద్రంలోని తర్లుపాడు రోడ్డు లో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇంచార్జి జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్కాపురం జిల్లా పరిధిలోని మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, ఎర్రగొండపాలెం నియోజక వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం జిల్లాకు సంబంధించిన అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు.

## అద్దంకిలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పర్యటన



**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, జనవరి 11)**

అద్దంకిలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పర్యటించారు. ట్రాఫిక్ కానిస్టేబుల్ ఆరుద్ర శ్రీనివాసరావును మంత్రి గొట్టిపాటి సన్మానించారు. విధి నిర్వహణలో శ్రీనివాసరావు దక్షతను మంత్రి గొట్టిపాటి అభినందించారు. శ్రీనివాసరావు నిబద్ధత ఎంతో మంది ట్రాఫిక్ పోలీసులకు ఆదర్శమని ప్రశంశించారు. మీరే రియల్ హీరో, మీ సేవలకు సెల్యూట్ట అని ఇటీవల మంత్రి గొట్టిపాటి ట్వీట్ చేసారు.

## మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

### నేడు కలెక్టరేట్‌లో పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ నిర్వహణ జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ పి రాజబాబు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 11)**

మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## తెల్లదొరల గుండెల్లో నిదురించిన రేనాటి వీరుడు వడ్డె ఓబన్న

### జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 11)**

తెల్లదొరల గుండెల్లో నిదురించిన రేనాటి వీరుడు వడ్డె ఓబన్న అని జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ కొనియాడారు. ఓబన్న 219వ జయంతి వేడుకలు ఆదివారం ప్రకాశం భవనంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి ఎస్.నిర్మల జ్యోతి ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఓబన్న చిత్రపటానికి పూలమాలవేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ వారి నిరంకుశ పాలనను, వారి అరాచక పన్నుల విధానాన్ని గడ్డపై ఎదిరించిన తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు, రేనాటి సూర్యుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సైన్యాధ్యక్షుడు వడ్డె ఓబన్న అని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ బి చిన ఓబులేసు, ఆర్డీవో లక్ష్మి ప్రసన్న, బీసీ కార్పొరేషన్ ఈడి వెంకటేశ్వరరావు, వడ్డెర సంఘం నాయకులు రాయపాటి అరుణ, చల్లా శ్రీను, చల్లా నాగేశ్వరమ్మ, పల్లపు హనుమంతరావు, పల్లపు రాఘవరావు, టి శివ ప్రసాద్, టి ఆంజనేయులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ సొసైటీ అధ్యక్షుడిగా దాసరి పిచ్చయ్య నాయుడు





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 11)**

గుంటూరు టౌన్‌లో జరిగిన స్వాతంత్ర పోరాటయోధుడు కన్నెగంటి హనుమంతు స్పోర్ట్స్ సొసైటీ ఫౌండర్ తిరుమల శెట్టి శ్రీనివాసరావు, ఏపీ స్టేట్ చైర్మన్ రిటైర్డ్ సూపరింటిండెంట్ ఆఫ్ పోలీస్ చెన్నంశెట్టి చక్రపాణి చేతుల మీదుగా ఉమ్మడి ప్రకాశం జిల్లా కన్నెగంటి హనుమంతు స్పోర్ట్స్ సొసైటీ అధ్యక్షులుగా దాసరి పిచ్చయ్య నాయుడు నియామక పత్రం అందుకోవటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ న్యూరాలజిస్ట్ పవన్ కుమార్, గుంటూరు జిల్లా జనరల్ సెక్రటరీ యర్రగోపు నాగేశ్వరావు, వైస్ చైర్మన్ బాబు, ప్రకాశం జిల్లా కాపునాడు జిల్లా అధ్యక్షులు పోగుల మల్లికార్జునరావు, బాపట్ల పార్లమెంటరీ కాపునాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు పసుపులేటి శ్రీమన్నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతిలో మెరుగైన ఫలితాల సాధనే లక్ష్యం



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, జనవరి 11)**

పదో తరగతి పబ్లిక్ పరీక్షలలో విద్యార్థిని, విద్యార్థులు మెరుగైన ఫలితాల సాధనే లక్ష్యంగా ఎస్ టి యు రూపొందించిన ఎస్ ఎస్ సి స్టడీ మెటీరియల్‌ను ఎర్రగొండపాలెం మండల విద్యాశాఖ అధికారులు పి. ఆంజనేయులు, మల్లు నాయక్ ఆవిష్కరించడం మైనది ఎంఈఓ మాట్లాడుతూ మార్కాపురం జిల్లా ఎస్ టి యు సహకారము తో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదోవ తరగతి పిల్లలకు ఉచితంగా పంపిణీ చేయడం చాలా శుభ పరిణామం అని కొనియాడారు. ఈ సందర్భంగా మార్కాపురం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ దే నాయక్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల పిల్లలు చదువులో ముందు ఉండాలన్న సంకల్పంతో నిష్ణాతులైన ఉపాధ్యాయులచే బ్లూ ప్రింట్ ఆధారంగా 100కు 100% మార్కుల సాధనే లక్ష్యంగా రూపొందించిన ఈ స్టడీ మెటీరియల్ విద్యార్థులకు మంచి ఉపయోగకరమైనదని అన్నారు. మురారి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి శ్రీనివాసులు ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మాట్లాడడం జరిగింది. ఎస్‌టి యు రూపొందించిన బుల్లెట్ కి పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు మార్కాపురం జిల్లా ప్రధాన కార్యదర్శి, ఆర్ దేశా నాయక్, ఎర్రగొండపాలెం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే శామ్యూల్, డి తిరుపతి నాయక్, గౌరవ అధ్యక్షులు జే వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు జీవి నరసయ్య, రాష్ట్ర కౌన్సిలర్ డి ఆత్మానంద ప్రభాకర్, ఎస్ కె కలాం, కె అంకన్న, సతీష్, ఆంజనేయులు, గుల్సన్ బాషా, రామ్మోహన్‌రావు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలి

**గాంధీ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున నిరాహార దీక్ష చేపట్టిన కాంగ్రెస్ శ్రేణులు**

**పలుగు, పారా, తట్టా, బుట్టలతో దీక్షలో కూర్చున్న కాంగ్రెస్ నాయకులు శ్రామికులు**

**పేదల నోటి కాడ కూడు లాక్కునే దుశ్చర్యకు పాల్పడుతున్న బిజెపి**

**జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా**







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 11)**

మహాత్మా గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని కోరుతూ దేశవ్యా ప్తంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహ త్మాగాంధీ విగ్రహాల వద్ద ఒక్కరోజు చేపట్టిన నిరాహార దీక్షలో భాగంగా ఆదివారం ఒంగోలు బాపూజీ షాపింగ్ కాంప్లెక్స్ వద్దగల మహాత్మా గాంధీ విగ్రహం వద్ద జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం పనిముట్లైన పలుగు, పారా తట్టా, బుట్టలతో, మెడలో నల్ల కండువాలు ధరించి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున సామూహిక నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సంద ర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లు షేక్ సైదా మాట్లాడుతూ మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధాతథంగా కొనసా గించాలని లేనిపక్షంలో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ఉపాధి హామీ కూలీలతో కలిసి ఇతర పక్షాలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టవలసి ఉంటుందని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈదా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ పేదల కోసం కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన ఈ పథకానికి తూట్లు పొడుస్తున్నారని ఆయన అన్నారు. ఒంగోలు నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవి రెడ్డి ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల నోటి వద్ద కూడు లాక్కునే దుశ్చర్యకు బిజెపి పాల్పడుతుందని ఆయన విమర్శించారు.

జాతీయ కిసాన్ సంయుక్త మోర్చా ప్రకాశం జిల్లా కన్వీనర్ చుండు రంగారావు మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన 12 సంవత్సరాల కాలంలో అన్ని వర్గాల ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందని అనేక నల్ల చట్టాలు తీసుకొచ్చిందని ఆయన తీవ్రంగా విమర్శించారు. జిల్లా లోక్సత్తా అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బిజెపిని చిత్తుగా ఓడించాలని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు, కొండేపి, కనిగిరి అసెంబ్లీ నియోజకవర్గల కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తలు బిఆర్. గౌస్, శ్రీపతి సతీష్, దేవరపల్లి సుబ్బారెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దాసరి రవి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, బీసీ, మైనార్టీ డిపార్ట్మెంట్స్ చైర్మన్లు మనం ప్రసన్ రాజు, నెట్టే సుబ్బారావు, షేక్ మహబూబ్ అలీ, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు నట్టే సుబ్బారావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు షేక్ రెహనాబాను, జిల్లా కాంగ్రెస్ పార్టీ కంట్రోల్ బోర్డ్ చైర్మన్ బొద్దు సతీష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గోరంట్ల కోటేశ్వరరావు, కాకర్లపూడి వేణు, జిల్లా ప్రధాన కార్యదర్శులు షేక్ రవూఫ్, శ్రీనివాసరాజు, పొదిలి మార్కాపురం కాంగ్రెస్ నాయకులు షేక్ జిలాని, షేక్ ఇమ్రాన్, అబ్దుల్లా, కనిగిరి నియోజకవర్గ మైనార్టీ నాయకులు అబ్దుల్ కలాం, షేక్ ఇమామ్, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు మహేష్, విద్యా యోజన మహిళా నాయకులు పెద్ద సంఖ్యలో ఈ దీక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు.

**నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేసిన చుండూరి**

జాతీయ సంయుక్త కిషన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు దీక్షలో కూర్చున్న కాంగ్రెస్ నాయకు లకు, కార్మికులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను ఇర్మింపజేశారు. మూడు రంగుల మయమైన బాపూజీ కాంప్లెక్స్ ఏరియా కాంగ్రెస్ చేపట్టిన నిరాహార దీక్ష సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహం మొదలుకొని అబ్దుల్ కలాం విగ్రహం వరకు కాంగ్రెస్ పార్టీ మువ్వన్నెల జెండాలు తోరణాలతో అలంకరించి బాపూజీ కాంప్లెక్స్ ప్రాంతమంతా మూడు రంగుల మయం చేశారు. చాలా కలం తర్వాత నగర ప్రజలు ఇలాంటి పరిస్థితి చూసి ఆనందం వ్యక్తం చేశారు.

**టెంట్ హౌస్ కార్మికుడి ప్రాణాలు కాపాడిన డిసిసి అధ్యక్షుడు షేక్ సైదా**

ఈ నిరాహార దీక్ష ఏర్పాట్లు కోసం టెంట్ ఏర్పాటు చేసేందుకు ఉదయం ఆరున్నర గంటల సమయంలో శ్రీనివాస రావు అనే కార్మికుడు పెండ్యాల్స నిర్మాణం కోసం స్టాండ్ ఎక్కి ఒక్కసారిగా కింద పడిపోవ దంతో ఉక్కిరి ,బిక్కిరిఐ గుండె ఆగిపోవడంతో ప్రాణాపాయ పరిస్థితి ఏర్పడింది అక్కడే ఉండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా వెంటనే ఆయనకు సిపిఆర్ చేసి ఆయన ప్రాణాలను నిలబెట్టారు అనంతరం 108 ని పిలిపించి ఆసుపత్రిలో చేర్పించి అతని ప్రాణాలను కాపాడటం జరిగింది. ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితి బాగా ఉంది.



# బత్తుల బాబురావు ఆధ్వర్యంలో ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జనవరి 11)**

బ్రిటిష్ పాలకుల గుండెల్లో నిద్రపోయిన స్వాతంత్ర్య సమరయోధుడు,వడ్డెర కులం ఆరాధ్య దైవం వడ్డే ఓబన్న జయంతి వేడుకలు మాచర్లలో అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. వడ్డెర సంఘం నాయకులు బత్తుల బాబురావు (వకీల్ సాబ్) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భారీగా కుల బాంధవులు పాల్గొని ఓబన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.“జై ఓబన్న.. జై వడ్డేర“ అనే నినాదాలతో పరిసర ప్రాంతాలు మారుమోగిపోయాయి,ఆయన చేసిన పోరాటాలను స్మరించుకుంటూ బత్తుల బాబురావు మాట్లాడుతూ బ్రిటిష్ సైన్యాన్ని గడగడలాడించిన వీర వడ్డే ఓబన్న చరిత్రను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సైన్యంలో సేనాధిపతిగా ఉండి, దేశం కోసం ప్రాణాలర్పించిన మహోన్నత వ్యక్తి ఆయన, కేవలం ఒక కులానికే పరిమితం కాకుండా,ఆయన చేసిన త్యాగాన్ని ప్రభుత్వం అధికారికంగా గుర్తించి,పాఠ్యపుస్తకాల్లో ఆయన చరిత్రను చేర్చాలి“అని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వడ్డేర కుల అభివృద్ధి కోసం, వడ్డే ఓబన్న జయంతిని ప్రభుత్వమే అధికారికంగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నందున వడ్డేర కార్పొరేషన్‌కు తగినన్ని నిధులు కేటాయించి కులస్తులను ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. నగరాల్లోని ప్రధాన కూడళ్లలో ఓబన్న విగ్రహాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ వేముల నాగయ్య, అడ్వకేట్ ఉప్పు లక్ష్మీనారాయణ, మంజుల అంకయ్య, ఓర్సు క్రాంతి కుమార్, చల్లా రాజారత్నం, గుంజా కృష్ణ, ఉప్పుతోళ్ల భవానీ ప్రసాద్, బత్తుల భవాని ప్రసాద్, బత్తుల శివ, కొమెర శ్రీను, రమణయ్య, యువజన సంఘాల ప్రతినిధులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చివరగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి వేడుకలను ముగించారు.వడ్డే ఓబన్న ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా పోరాడాలని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.

# నేడు పలు ప్రారంభోత్సవాల్లో పాల్గొననున్న ఎంపి, ఎమ్మెల్యే



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 11)**

మండలంలోని పాత మన్నేటికోట పంచాయతీ కార్యాలయం పక్కన విపిఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరపున ఆర్వో వాటర్ ప్లాంట్, సిసి రోడ్ ను ప్రారంభించే కార్యక్రమం జరుగుతుందని మండల టిడిపి పార్టీ అధ్యక్షులు రాచగల్లు సుబ్బారావు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com